# 'నౌకా నిర్మాణం'పై దక్షిణ కొరియా ఆసక్తి

**● అమరావతికి అనుబంధంగా కొరియా పారిశ్రామిక నగరం ఏర్పాటు ● ఏపీలో ఓడరేవుల అభివృద్ధి ● జలమార్గాల అభివృద్ధి ● అనంతపురం జిల్లా అతి స్వల్పకాలంలోనే ఆటోహబ్ ● ముఖ్యమంత్రి చంద్రబాబు**

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : నౌకానిర్మాణ రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి దక్షిణ కొరియా సంస్థలు ఆసక్తిని కనబర్చాయి. నీటిని శుద్ధి చేసే ప్రక్రియలో తాము అభివద్ధి చేసిన సాంకేతికతను అందించడానికి సంసిద్ధతను వ్యక్తంచేశాయి. జియాంగ్ డాక్ మిన్ నేతత్వంలో అమరావతికి వచ్చిన దక్షిణ కొరియా పారిశ్రామికవేత్తల బందం సోమవారం రాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ప్రజావేదిక సమావేశ మందిరంలో కలిసి ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలపై చర్చించింది. జియాంగ్ డాక్ మిన్ దక్షిణ కొరియాలో భారత కాన్సుల్ జనరల్‌గా ఉన్నారు. ప్రముఖ పారిశ్రామిక నగరం 'బుసాన్' నుంచి వచ్చిన పలువురు పారిశ్రామికవేత్తలు ఈ బందంలో ఉన్నారు. ఏపీలో ఆహార, వస్త్ర తయారీ పరిశ్రమలు, నౌకా నిర్మాణం, ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ రంగాలపై ప్రధానంగా వీరు దష్టిపెట్టారు. ముఖ్యమంత్రిని కలవడానికి ముందు వీరు సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన కార్యదర్శులు, అధికారులతో రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొని వ్యాపార అవకాశాల గురించి తెలుసుకున్నారు. భారతదేశంలో సుదీర్ఘ సముద్ర తీర ప్రాంత రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో నౌకానిర్మాణ రంగంలో పెట్టుబడులు పెట్టడం ఉభయులకూ లాభిస్తుందని ఈ బందం స్థూలంగా ఒక అభిప్రాయానికి వచ్చింది. ఇదే అంశాన్ని ముఖ్యమంత్రి దగ్గర ప్రస్తావించిన జియాంగ్ డాక్ మిన్-తమ దేశానికి చెందిన పారిశ్రామిక సంస్థలు ఒక గ్రూపుగా ఏర్పడి ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయని తెలియజేశారు. దీంతో పాటు సముద్ర సంబంధిత (మ్యారిటైమ్) వాణిజ్యం పట్ల ఆసక్తిగా ఉన్నట్టు చెప్పారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ, ఏపీలో అనేక ఓడరేవులను అభివద్ధి చేస్తున్న తరుణంలో నౌకా నిర్మాణంలో పెట్టుబడులు పెట్టడానిక ముందుకు రావడం అభిలషణీయమని అన్నారు. ప్రపంచస్థాయి మెగా పోర్టులతో సముద్ర రవాణాలో అతిపెద్ద లాజిస్టిక్స్ కేంద్రంగా ఉన్న బూసాన్ నుంచి వచ్చి ఇక్కడ పెట్టుబడులు పెట్టడం కొత్త రాష్ట్రానికి ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. సముద్ర రవాణాలో దేశంలో రెండో స్థానం సాధించామని వివరించారు. 'భారతదేశం జనాభాపరంగా పెద్ద దేశం. ఇక్కడ రవాణా వ్యయం చాలా తక్కువ. సాంకేతికంగా ఎంతో అభివద్ధి చెందడం వల్ల తూర్పు తీర ముఖద్వారంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ అన్నివిధాలుగా అత్యంత అనుకూలంగా ఉంటుంది' అని ముఖ్యమంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జలమార్గాలను అభివద్ధి చేస్తున్నామని, ఇక్కడి నుంచి మూడు రాష్ట్రాలకు కాలువల ద్వారా సరకు రవాణా చేయాలన్నదే లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో జల వనరులే ప్రధాన బలం. నదులు, కాలువలు, జలశయాలు, సముద్ర తీర ప్రాంతం ఉండటం వల్ల నౌకా నిర్మాణం, మ్యారిటైమ్ రంగాలలో పెట్టుబడులు పెట్టడానికి ఆంధ్రప్రదేశ్ అన్నివిధాలుగా అనువుగా ఉంటుంది' అని ముఖ్యమంత్రి కొరియా బందానికి వివరించారు. ఆటోమొబైల్ రంగంలో చక్కటి సానుకూల వాతావరణాన్ని నెలకొల్పడంలో దష్టి పెట్టడం వల్లే కియా వంటి దిగ్గజాలు రాష్ట్రానికి వచ్చాయని, ఇప్పుడు నౌకానిర్మాణం, సముద్ర ఆధారిత పరిశ్రమల ఏర్పాటులో కూడా ఆ తరహా విధానాన్నే అనుసరిస్తామని తెలిపారు. ఏపీకి, దక్షిణ కొరియాకు కొన్ని అంశాల్లో సామీప్యత ఉందని, జనాభాపరంగానే కాకుండా ఇతరత్రా కొన్ని దగ్గర పోలికలు ఉన్నాయని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. దక్షిణ కొరియా ప్రజలు సజనతో క్రియాశీలకంగా ఉంటారని, వారి నుంచి ప్రేరణ పొంది ఏపీలో బూసాన్ తరహా పారిశ్రామిక నగరాన్ని తీర్చిదిద్దడానికి ఉపక్రమించానని గుర్తుచేశారు. కొరియా దేశవు పరిశ్రమలతో అనంతపురం జిల్లా అతి స్వల్పకాలంలోనే ఆటోహబ్‌గా మారిపోయిందని చెప్పారు. అదే స్ఫూర్తితో అమరావతిలో కూడా దక్షిణ కొరియా పారిశ్రామిక ప్రాంతాన్ని అభివద్ధి చేస్తామని ప్రకటించారు. గతంలో తన దక్షిణ కొరియా పర్యటనలోనే ఏపీలో కొరియన్ ఇండస్ట్రియల్ సిటీ ఏర్పాటుకు అవగాహన ఒప్పందం చేసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. నీటి శుద్ధిలో దక్షిణ కొరియా సాధించిన ప్రగతి కొత్త రాష్ట్రానికి ఉపకరించాలన్న తన అభిలాషను ముఖ్యమంత్రి వ్యక్తపర్చారు. బూసాన్ నుంచి మరిన్ని పరిశ్రమలను ఏపీకి తీసుకురావడంలో సహకరించాలని కోరారు. 21 రోజుల్లోనే పరిశ్రమలకు అనుమతులను అందిస్తామని, మరింత పెట్టుబడులతో ముందుకు వచ్చి ఏపీని ప్రముఖ తయారీ కేంద్రంగా అభివద్ధి చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివద్ధి మండలి కార్యనిర్వాహకాధికారి జాస్తి కష్ణ కిషోర్ తొలుత కొరియా పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రికి పరిచయం చేశారు. ఏపీ తమను బాగా ఆకర్షించిందని, ఆహార, వస్త్ర తయారీ రంగాలతో పాటు అపెరల్-టెక్స్‌టైల్స్ రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి తగిన వ్యూహాలతో వస్తామని బందంలోని సభ్యులు ముఖ్యమంత్రికి చెప్పారు. బుసాన్, ఏపీ మధ్య బలమైన ఆర్థిక, వాణిజ్య, సాంస్క తిక సంబంధాల కోసం చొరవ చూపాలని జింగ్ డెక్-మిన్ ముఖ్యమంత్రిని కోరారు. సమావేశంలో పరిశ్రమల మంత్రి అమరనాథరెడ్డి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్, సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ వెంకటేశ్వర్, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



సూర్య Tue, 23 October 2018
epaper.suryaa.com/c/33332280